1948 (4)

శ్రీ శోభనాచల పిక్చర్సు లిమిటెడ్‌వారి కానుక



మ దా ల స - పూర్ణా రి లీ జు

## తారాగణము

శ్రీమతి కృష్ణవేణి ... ... మదాలస
,, అంజలీదేవి ... ... కుండల
,, జూనియర్ శ్రీరంజని ... చండి
,, జ్యోషి ... ... ... రాణి
,, నాగరత్నం ... ... మదనిక
,, ఇందిర ... .. ... నాగరాణి
కుమారి బాలా త్రిపుర సుందరి ... సరస్వతి
,, అనసూయ ... ... ... రుక్మిణి
,, వసుంధర ... ... ... శాంత
శ్రీయుత రఘురామయ్య ... ... ఋతుధ్వజ
,, సదాశివ బ్రహ్మం ... ... టిట్టిభ
,, ఏ. వి. సుబ్బారావు ... ... పాతాళకేతు
,, రామిరెడ్డి ... ... ... తాళకేతు
,, రేలంగి ... ... ... యోగానంద్
,, కుంపట్ల ... ... ... గాలవఋషి
,, రాఘవన్ ... ... శతృజిత్
,, శ్రీవత్స ... ... ... నాగరాజు
,, కృష్ణమూర్తి ... ... మణిభద్ర
,, భుజంగరావు ... ... మణికంధర

తదితరులు

# కథాసంగ్రహము

మదాలస త్రిలోక సౌందర్యవతియైన ఒక గంధర్వ కన్య. ఆమెను హరించి తమ ప్రభువైన పాతాళకేతునకు అర్పింపవలయునని అనేకమంది రాక్షసులు ప్రయత్నించుచుండిరి.



మదాలస తన సఖులతో భూలోకమునంగల పద్మసరోవర ప్రాంతమున విహరించి పోవుచుండెను. ఒక దినమున ఒక రాక్షసుడు సర్పాకారమున ఆమెను పట్ట ప్రయత్నించెను. అట్టితరి అయోధ్యా పురాధీశ్వరుడైన శతృజన్మహారాజ పుత్రుడు ఋతుధ్వజుడరుదెంచి, ఆ రాక్షసుని వధించి, ఆమె ప్రేమకు పాత్రుడయ్యెను. నాటినుండి మదాలసా ఋతుధ్వజులు పద్మసరోవర ప్రాంతమున కలియుచుండిరి.

పాతాళకేతుడు పాతాళలోకమునకు ప్రభువు. ఈతడు బహుక్రూరుడై మహర్షుల బాధించుచు, యజ్ఞ యాగాది క్రతువుల ధ్వంసము చేయుచుండెను. వీని బాధలు పడలేక గాలవమహర్షి సూర్యభగవానుని ప్రార్థించెను. అంత సూర్యభగవానుడు ప్రత్యక్షమై, ఒక దివ్యాశ్వమునొసంగి,

దానిని ఋతుధ్వజున కొసంగిన, వారి బాధలు నివారింప గలడని చెప్పెను.

అంతట గాలవమహర్షి ఒక యాగమును సంకల్పించు యాగ రక్షణార్థమై ఋతుధ్వజుని నియమించెను. ఋతుధ్వజునికొరకై పద్మసరోవరమునకు వచ్చిన మదాలసను పాతాళకేతుడు హరించి, పాతాళలోకమున బంధించెను. అప్పటికే మదాలస ప్రియసఖియైన కుండల పాతాళ లోకమున బంధితయై యుండెను.

గాలవ యాగము ప్రారంభమయ్యెను. ఋతుధ్వజుడు తన మిత్రుడైన టిట్టిభునితో యాగమును సంరక్షించుచుండెను. పాతాళకేతు డిదివిని, అనుచర సమేతముగ మాయవేషముల ధరించివచ్చి యాగధ్వంసముగావించి, పాతాళమునకు పారిపోయెను. ఋతుధ్వజుడు దివ్యాశ్వ ప్రభావమున పాతాళముఁ ప్రవేశించి, పాతాళకేతుని సంహరించి, మదాలసా సమేతముగ గాలవాశ్రమమున కరుదెంచి, యాగము పూర్తిగావించి, అయోధ్యఁ జేరి, మదాలసను వివాహమాడి సుఖంబుగా నుండెను.

పాతాళకేతుని సోదరుడైన తాళకేతుడు తన సోదరుని వధించిన ఋతుధ్వజునిపై పగబూని మాయ ఆశ్రయము నొకటి కల్పించుకొని మహాతపస్వివలె నందుండెను. ఒక నాడు గాలవాశ్రమమునకు పోవుచున్న ఋతుధ్వజుడు, యీ



మాయా ఋషినిగాంచి నమస్కరించెను. అంత తాళకేతుడు తానొక యాగమును తలపెట్టితిననియు, దానికి ధన సహాయము కావలెననియు కోరెను. అంత ఋతుధ్వజుడు తన కంఠహారమును మాయాఋషికి నొసంగెను. ఆహారమును గైకొని, రాకుమారుని ఆతిధ్యమునకై ఆశ్రమముననే నిలిపి తాను స్నానము చేసివచ్చెదనని చెప్పిపోయెను. తన మాయచే క్షణములో అయోధ్యఁ చేరి, తాళకేతునిచే రాకుమారుడు వధింపబడెనని కంఠమాలను రాజునకు ఆనవాలుగా చూపెను. భర్త మరణవార్త విని, మాయాఋషి వాక్యములు, సత్యములని నమ్మి, ఆ మహాయిల్లాలు మదాలస, భర్తతోడిదే లోకమనుకొని ప్రాణముల విసర్జించెను.



ఋతుధ్వజుడు తిరిగి గృహముచేరి, తన అసత్య మరణవార్త విని మరణించిన తన భార్యకై, సర్వము పరిత్యజించి పిచ్చివాడాయెను. తిరిగి మదాలస ఎట్లు పునర్జీవితయైనదీని, నాయికా నాయకుల, అమరప్రేమకు జయమెట్లు సిద్ధించినదీని, వెండితెరపై గాంచుడు!



# పాటలు

## 1. టిట్టిభ

చీరతోనిదే । సింగారమంతా అంతా । ॥చీ॥

చీరగట్టే చిన్నదాని చెంతా । మగవాడెంత ॥చీ॥

## 2. మదాలస—సఖులు

సుమజ్ఞ మీ పరీసరమూ ।
రమణీయ మీ సరోవరమూ ॥సు॥

ఆహాహా తరుల తావళమూ ।
ఓహో సుందరా చలమూ ॥సు॥

ఝళం ఝళం ధ్వని జలాపాతముల
కలస్వనంబుల శకుంతములతో
నాట్యమాడు వన మయూరములతో
ఝుం మ్మటంచు మ్రోగు తుమ్మెదలతో
కో కో కో యను కోయిల గీతీ
కుహూ యని పంచమ రాగమున॥ ॥సు॥

## 3. గాలవ

శ్లో॥ జయతు జయతు దేవో
సర్వలోకైక జీవో ।
తేజసామపి తేజస్వీ
మనస్వీ విశ్వభావనః ॥



## 4. గాలవ

శ్లో॥ త్వంహిబ్రహ్మ । శివచ్ఛత్వం !
కేశవస్త్వం దివాకరా ।
పాలయశ్య పరంధర్మం
లోకాన్ ఆపన్న జీవితాన్ ॥

## 5. గాలవ

జయజయాయ । సూర్యాయనమో ।
సర్వలోక సాక్షిణే । సవిత్రే ।జయ॥

భాస్కరాయ । భువన బాంధవాయ
హారిదస్వాయా । నమో । నమో ।
మూర్తిత్రయ రూపాయ రవయే ।
మార్తాండాయ । మహాత్మనే ।
గ్రహపతయే । దినాధిపతయే ।
కర్మసాక్షిణే నమోనమో॥ ॥జయ॥

## 6. చండి

సీతమ్మ । మాయమ్మ ।
శ్రీరాముడు మాకుతండ్రి ।
కిష్కింధా పురవాసులు ।
కపులందరు మాబలగమె ।
హనుమంతుడు మా యన్న ।
సుగ్రీవుడు మా మామ ।
అంగదుడే మా బావ ।
జాంబవంతుడే । మా తాత॥ ॥సీ॥







7. బిచ్చగాడు

ఏమిజన్మంబేమి జీవనమూ ।
యీ మాయ కాయము ॥ఏమి॥
ఏమిజన్మంబేమి జీవన
మేమి శాశ్వత మేమి సౌఖ్యము
ఏమి నా ప్రారబ్ధ కర్మము
స్వామి నన్నిటు జేసి మరచెను ।
జీవా । జీవా । జీవా । జీవా ॥

8. బిచ్చగాడు

సాంభ సదాశివ సాంభసదాశివ । సాంభసదాశివ సాంభసదాశివోం ।
శంకరభక్తవ శంకరలోక శుభం కరపురహర సాంభశివోం ।
చంద్రకళాధర సాంద్రదయాకర యింద్రార్చిత శివ సాంభశివోం ॥

9. కుండల

ఆహా, మహారాజ । ఓహో దానవేంద్రా ॥
త్యాగభోగా రాగలీల । యోగవైభోగ ఆహా ఓ మహాభోగ ।
ఈ కుసుమాంజలి గైకొనుమా । సువాసనాఫలమిా । సుమాంబలి
సురారిలోక నుతా ॥ ఆహా॥

మంగళనీరాజనము । పరిమళించు వింజామరమూ ।
చిన్న వెన్నల పన్నీరు । అవధరింపు మిదిగో సురారి ।
నీకీర్తి యీరేడు లోకాలలో । నిండారనోయి శోభాకార ।
వినవోయి మధురాతి మధురగీతికా ।
కనులార కనవోయి నటనవైఖరి నా నటనవైఖరీ॥



10. కుండల

స్వాతంత్రమున కన్న । స్వర్గలోకము లేదు ॥ స్వా ॥
పారతంత్రము కన్న నరకంబుమరిలేదు ॥ స్వా ॥
పరునియింట భుజియించు పాయసాన్నము కన్న (కంటె)
తనయింటనే యింత గంజిద్రాగినను మేలు ॥
పరమాదరముతో నను పాలించితివి కాని
విరహార్తనగు నన్ను విభునిజేరగ నీవా ।
రాజా । ధనుజకుల తేజా । గుణమణి విరాజా ॥

11. మదాలస

ఇందులకేనా భవాని । యిన్నాళ్ళీగతి నను కాపాడుట ॥
తారలుక్రమింగె కారుచీకటిని । హోరుగాలితో
ఘోరారణ్యము బారిపడుటకేనా । ఒకదారియు కనలేనా ।
వరప్రసాదిగ కరుణించుట ఈవలవంతల పాల్సేయుటకేనా ।
వేయివెతలలో త్రోయుటకేనా । మాతా మాతా మాతా ॥

12. పాతాళలోక దాసీలు

ఓ రాణీ । మహారాణీ । మంగళస్నానమునకు లెమ్మా ॥
స్నానమాడి వలువజిగితో । మేలినగతో నగవులొలుకా
శోభగనుమా । ప్రేమచిలుకా ॥ ఓ ॥

కుండల

శుభము గాంచితి నినుచెవులారా ।
ఖేదముతీరా । మోదముమీరా । మనసులు తీరా।
కోరికలీడేరా । సుఖము లలరారా॥





మదాలస

వీన లలరా వినగాంచితిగా ।

మేలివా ర్త యిటులీ వే

మదిలో యేదియో । ముదమూ బాలా ।

కోరకె తీరెనుగా । మన కోరికతీరెరానుగా

13. చండి

పాలకడలి కలిసి సురాసురులు కలసి ॥ పా ॥
పంతముతో జిలికిరి సుధ పంచుకొనగదలచి ॥ పా ॥
ఆదిశేషుడే త్రాడట । ఆదికూర్మమే కుదురట
మందరగిరి కవ్వమట । మధించిరట ఝుం ఝుం మ్మని ॥పా॥
ఇందిరజనియించె । గోవిందుడు వరియించె ।
బృందారకు లందరు జయదుందుభువులను మ్రోయింపగ ॥పా॥

14. చండి

ఇదియటరా నీ కీలకమంత్రం । పతులు మతులూ । విరచీ । చెరెచెద
ఛీ ఛీ భడవా ।
పండువంటి నా సంసారంబును పాడుసేయగా । దలచితివా
మది కలచితివా ॥ ఇ

స్వామి

హర హర జడమతినైతి । ఎరుగక యీ గతి చెడితి
మరి యికవస్తె నీకు నమస్తె । బుద్ధి బుద్ధి ననుదయ గనుమా ।
తల్లీ దయగనుమా ॥



టిట్టిభ

యోగివిగా భోగివిగా । భోగిని బైరాగినిగా
మార్చికొంపలార్తువా । బోడియెతి । కుటిలమతి । కపటియతి
పోనీవే తప్పుసహించి । కరుణదలచి యీ నాటికి
బ్రహ్మహత్యా పాపమూ సుమీ ॥
తపసివనీ । కృపనుగనీ । విడచితి ఫో ఫో
తగువుపలికి యతిని విడిచి । పనుపదలచితె॥

స్వామి

పతియె సుమీ । సతికిగతీ । తగదిటుబాల

టిట్టిభ

యతుల పలుకులు నిజమె । కుటిలమతులు యతులా

చండి

తలకుమీరి నా కార్యములోనా । తల యిరికింపకుమా
సతీపతుల । సరాగములు । విరాగికేటు । లెరుంగనగు
తపసులకిట తగునా । ఛీ । ఛీ । తపసుల కిది తగునా ॥

15. మదాలస

పాడవె మధురీతి । పరమమైత్రిగీతి॥
భావజీవాశ్రుతులు ఫల్లవించె ఖ్యాతి ।
జగతిప్రేమానంద పరవశముగా॥

16. రుక్మిణి

మంగళమని పాడరె । సారంగ లోచనలూ ।
మంగళకరుడైన హరికి హారతులెత్తి ॥
ముత్యాల హారతులు । ముత్తైదువులూ
సత్యానందుని కిడరె । చానలందరూ ॥





17. మదాలస

ప్రియసఖా ప్రణయగీతి నా
ప్రియసఖా వినగదోయీ
మనజీవితమే । మధుగీతి ।
ప్రియసఖా వినగదోయీ
శశిచంద్రికా రుచిరమై సుస్వరరాగముగా
సతీపతుల ప్రియజీవితమె ।
ప్రియసఖా వినగదోయి ।

ఋతుధ్వజ

రమణీ మనోహరా
సఫలమాయె నా ఆశాంతరము । ప్రణయాంబుధిలో తేలెదమూ
సుఖడోలికలో సాగెదము మన ప్రేమ మధురగీతి॥

18. మదాలస

శరణం తవచరణంమే కరుణామయి జననీ
శరణాగత భరణాయత । కరుణాలయ మహితే । మాతా ॥
నిరపాయ చిరాయుషం । కురు । నరపాలసుతం మేపతిం
స్థిరసౌభాగ్యవితం । మాం । పరిపాలయ కరుణాలయ ॥ శ ॥

19. రుక్మిణి

హాయి హాయి అందాలపాప । నిదురపోతి విదియేరా
ఆటలు మరిగీ అలసినావూ । పాటలుపాడెద నిదురపోరా॥

20. నాగలోక నృత్యం

జై జై సరస్వతి । జయమంగళ హారతి జయహారతి
వీణాపల్లవపాణి । వాణీ కమలజురాణి ॥ జై ॥



21. శ్లోకం నాగరాజు

జయతు సకలభాషా సరసర్వభూషా
జయ జయ సుమనీషా । కావ్యగీతానుపోషా
జయశ్రితజనతోషా । సచ్చిదానంద వేషా ॥

22. నాగరాజు

జై జై మాతా సరస్వతీ
సంగీతకళా సరస్వతీ
సాహిత్యకళా సరస్వతీ జై సరస్వతీ.

23. నాగరాజు

జై జై మాతా । సరస్వతీ
సంగీతకళా సరస్వతీ ॥ జై ॥
సాహిత్యకళా । సరస్వతీ ।
సకలాగమ వసతి । సరస్వతి ॥ జై ॥
జై సరస్వతి జై సరస్వతీ ।

24. నాగరాజు

శుభకరీ । భువనపావనీ । భవానీ ॥ శు ॥
అభయమొసగవే । అఖిలజీవనీ ।
కనికరింపవే । దేవీ । కరుణనింపవే ॥ శు ॥
శరణమునీవే ! మొరవినరావే ।
పరమేశుని గూడి ।
ఉమాసతీ । నీ సమాన మెవరే
సమాశ్రితుల బ్రోవ ॥ శు ॥





శంభో శంకర చంద్రకళాధర
శరణాగత జన భవతరణా ॥శం॥
పరాత్పరా నాపై। నిరాదరణమేరా।
బిరాన నను బ్రోవా।
దేవావరా లాసగరావా।
దేవ దేవ దీ నావనభావ। మహాదేవశంభో।
శంకరమహాదేవశంభో
హరి హర। మహాదేవ శంభో ॥
దేవ దేవ శంభో। మహాదేవ శంభో ॥దే॥
మహాదేవ శంభో। మహాదేవశంభో ॥

## 25. మదాలస

బ్రతికేమి జగానా। పతిబాసిన చానా।
వెతలకే నా మిగిలినది। గతిమాలిన తనువు
తరియింతు నే విధాన। విధి నే మనుదాన।
పతివియోగ వేదనా। సతికి నరక యాతన
కరుణింపరారుగా। బ్రతికింపలేరుగా।
పతి దాన మీయరా ॥



★

# టెక్నీషియన్స్

| | | | |
|---|---|---|---|
| కవి | ... | ... | శ్రీ బలిజేపల్లి |
| సంగీతం | ... | ... | యస్. హనుమంతరావు, దినకరరావు |
| నృత్యము | ... | ... | వెంపటి సత్యం |
| ఛాయాగ్రహణము | ... | ... | సి. యం. మారి |
| శబ్దగ్రహణము | ... | ... | యం. బి. వాల్కే |
| శిల్పము | ... | ... | టి. వి. యస్. శర్మ |
| కార్య నిర్వాహకుడు | | ... | కె. వి. సుబ్బారావు |

★

దర్శకత్వం:

చిత్రపు నారాయణమూర్తి

## రాబోవు మా నూతన చిత్రము

**అంజలీదేవి, నాగేశ్వరరావు, ఎ. వి. సుబ్బారావు**

న టిం చి న

# మ్యాజిక్ హార్స్ - కీలుగుఱ్ఱం



# Sobhanachala Pictures Ltd.,

**Mirjapur house — Mylapore, Madras.**

Printed at the B. N. K. Press, Madras.